# అలర చంచలమైన ఆత్మలందుండు నీ యలవాటు చేసేనీ వుయ్యాల

అలర చంచలమైన ఆత్మలందుండు నీ యలవాటు చేసేనీ వుయ్యాల ।
పలుమారు నుచ్ఛ్వాస పవనమందుండు నీ భావంబు దేలిపే నీ వుయ్యాల ॥ 1 ॥

ఉదాయాస్త శైలంబులో నర కంభములైన వుడుమండలము మోచేన వుయ్యాల ।
అదన ఆకాశపదము అడ్డొదూలంబైన అఖిలంబు నిండే నీ వుయ్యాల ॥ 2 ॥

పదిలముగ పేదములు బంగారు చేరులై పట్టి పేరపై తోచే వుయ్యాల ।
వదలకిటు ధర్మదేవత పీఠమై మిగుల వర్ణింప నరుదాయై వుయ్యాల ॥ 3 ॥

మేలు కట్లయి మీకు మేఘమండలమేల్ల మేరుగునకు మేరుగాయే వుయ్యాల ।
నీల శైలమువంటి నీ మేనికాంతికి నిజమైన తోడవాయే వుయ్యాల ॥ 4 ॥

పాలిండ్లు కదలగా పయ్యదలు రాపాడ భామినులు వడినూచు వుయ్యాల ।
వోలి బ్రహ్మాండములు వోరగువో యని భీతి నోయ్య నోయ్యనైరి వూచిరుయ్యాల ॥ 5 ॥

కమలకును భూపతికి కదలు కదలకు మిమ్ము కౌగలింపగజేసే నుయ్యాల ।
అమరాంగనలకు నీ హాస భావ విలాస మండంద చూపే నీ వుయ్యాల ॥ 6 ॥

కమలాసనాదులకు కన్నుల పండుగై గణతింప నరుదాయే వుయ్యాల ।
కమనీయ మూర్తి పేంకటశైలపతి నీకు కడుపేడుకై వుండే వుయ్యాల ॥ 7 ॥